క్లుప్తంగా

వైభవంగా శ్రీరామనవమి వసంతోత్సవాలు



యాగశాలలో ప్రత్యేక హవనాలు జరిపిస్తున్న అర్చకులు

నెల్లిమర్ల రూరల్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం సీతారామస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి వసంతోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం వేకువజామున స్వామికి ప్రాతఃకాలార్చన, బాలభోగం నిర్వహించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీమద్రామాయణ, సుందరకాండ పారాయణం చేపట్టారు. స్వామి సన్నిధిలో లక్ష తులసీ దళార్చన, కుంకుమార్చనను అర్చకులు అత్యంత వైభవోపేతంగా కొనసాగించారు. యాగశాలలో గాయత్రీ రామాయణం, సంక్షేమ రామాయణం నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా అభయాంజనేయ ఆలయ ప్రారంభోత్సవం



స్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్సీ సురేష్‌బాబు, తదితరులు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని పెద తరిమి గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట పూజలు శనివారం వైభవంగా జరిగాయి. వేకువజాము నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ల పితామహుడు మండల్



బీపీ మండల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ నాయకులు

విజయనగరం ఫూల్‌బాగ్: బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ వర్ధంతిని ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీరాధాకృష్ణ యాదవ కల్యాణ మండపంలో శనివారం నిర్వహించారు. బీసీల అభ్యున్నతి కోసం కృషిచేసిన మండల్ బీసీల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా రిజర్వేషన్లు సాధించటానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో బీసీ నాయకులు గొంప అప్పలరాజు, భాస్కరరెడ్డి, అవనాపు లక్ష్మణరావు, జనార్దన, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



పాదచారులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న సేవాసమితి సభ్యులు

భోగాపురం: మండల కేంద్రం భోగాపురం జాతీయ రహదారి బస్‌స్టాప్ వద్ద శ్రీసత్యసాయి సేవాసమితి జ్ఞాన మందిరం సభ్యులు శనివారం చలివేంద్రం ప్రారంభించారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా ఏటా వేసవిలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు సమితి సభ్యులు తెలిపారు. తొలిరోజు ప్రయాణికులు, పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు కాపుగంటి కృష్ణారావు, అట్టాడ సూర్యనారాయణ, కాంతి, తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల కేటాయింపు పరిశీలన



ఈవీఎం గోదామును పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

నెల్లిమర్ల: గోదాముల్లోని ఈవీఎంల కేటాయింపు ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి శనివారం పరిశీలించారు. ర్యాండమైజేషన్ ప్రకారం ఈవీఎంలను వివిధ నియోజకవర్గాలకు శుక్రవారం కేటాయించిన విషయం తెలిసిందే. నియోజకవర్గాలకు వచ్చిన ఈవీఎంల సీరియల్ నంబర్ల ప్రకారం వేరుచేసి, స్కానింగ్ చేసే కార్యక్రమం ప్రస్తుతం జరుగుతోంది. ఈ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో జేసీ కె.కార్తీక్, డీఆర్వో ఎస్.డి.అనిత, ఈవీఎంల నోడల్ ఆఫీసర్ బి.ఉమాశంకర్, డీఆర్డీఏ పీడీ ఎ.కళ్యాణచక్రవర్తి, నెల్లిమర్ల తహసీల్దార్ రామరాజు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవెన్యూ, డీఆర్డీఏ, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రలోభాలకు లొంగొద్దు

పూసపాటిరేగ: ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్సై ఎ.సన్యాసినాయుడు తెలిపారు. మండలంలోని నడిపల్లితో పాటు పలు గ్రామాల్లో శనివారం ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు.

జగనన్నకే మా ఓటు



విజయనగరంలో మహిళార్యాలీలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు వై.వి.సుబ్బారెడ్డి, కోలగట్ల వీరభద్రస్వామి, బెల్లాన చంద్రశేఖర్ తదితరులు

మహిళాలోకం కదలివచ్చింది. విజయనగరం పట్టణంలో తమ అభిమాన నేతలకు మద్దతుగా శనివారం ప్రచారం చేసింది. జగనన్నకే మా ఓటు అంటూ నినదించింది. అక్కచెల్లెమ్మల సంతోషమే లక్ష్యంగా 58 నెలల పాలన అందించిన జగనన్నకు అండగా ఉంటామని తెలియజేసింది. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి విజయనగరం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేసింది. సుమారు 8వేల మంది మహిళలు జగనన్నకు జేజేలు పలుకుతూ వైఎస్సార్ కూడలి నుంచి కోట కూడలి వరకు సాగారు.

– విజయనగరం



సభలో మాట్లాడుతున్న వై.వి.సుబ్బారెడ్డి



విజయనగరం పట్టణంలో మహిళల ప్రచారం

రెడ్డిలందరూ వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలి



మాట్లాడుతున్న బాలబ్రహ్మరెడ్డి, కరుణాకరరెడ్డి, తదితరులు

విజయనగరం టౌన్: వైఎస్సార్‌సీపీకి రెడ్డి సామాజిక వర్గం అండగా నిలవాలని రెడ్డి జేఏసీ జాతీయ అధ్యక్షుడు మారం బాలబ్రహ్మరెడ్డి, ఓసీ రెడ్డి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం బాలబ్రహ్మరెడ్డి నివాసంలో వారు విలేకరులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కోడానికి పార్టీలన్నీ ఏకమవుతున్న నేపథ్యంలో రెడ్డిలందరూ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. తెలుగుదేశం పార్టీ రెడ్డి ప్రజాప్రతినిధుల ఐక్యతను దెబ్బతీసి వైఎస్సార్‌సీపీకి దూరం చేసేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. దీన్ని సమైక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై నిందలు మోపుతూ చంద్రబాబునాయుడు పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. టీడీపీ చేసే విష ప్రచారాన్ని రెడ్డిలందరూ సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జి.నాగిరెడ్డి, ఎస్.అచ్చిరెడ్డి, పి.భాస్కరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష

నెల్లిమర్ల: మహాత్మా జ్యోతిరావుపూలే బీసీ సంక్షేమ బాలికల గురుకుల కళాశాల ప్రవేశ పరీక్ష శనివారం ప్రశాంతంగా జరిగింది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 595 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 516 మంది పరీక్షకు హాజరయ్యారు. నెల్లిమర్ల కేంద్రంలో 335 మంది, గజపతినగరం కేంద్రంలో 181 మంది పరీక్ష రాసినట్లు గురుకులాల జిల్లా కన్వీనర్, నెల్లిమర్ల కళాశాల ప్రిన్సిపాల్ రమా మోహిని తెలిపారు. 79 మంది పరీక్షకు గైర్హాజరయ్యారు. నెల్లిమర్ల కళాశాలలో ఎంపీసీ 60, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ 40 సీట్లు చొప్పున అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

కార్తీక్‌కు 982వ ర్యాంకు



డి.ఎల్.సాయికార్తీక్

విజయనగరం రూరల్: ఇటీవల విడుదల చేసిన ఆల్ ఇండియా సైనిక పాఠశాలల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో విజయనగరానికి చెందిన దేవభక్తుని లక్ష్మీసాయి కార్తీక్ 982 ర్యాంకు సాధించాడు. సైనిక పాఠశాలల్లో ప్రవేశాలకు ఫిబ్రవరిలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలో కార్తీక్‌కు 300 మార్కులకు 269 మార్కులు వచ్చాయి. ఆల్ ఇండియా స్థాయిలో జనరల్ కేటగిరిలో 982 ర్యాంకు సాధించి కేరళలోని కాజకూటమి స్కూల్‌లో సీటు పొందాడు.

నేడు విద్యుత్ అంతరాయం

నెల్లిమర్ల రూరల్, పూసపాటిరేగ: నెల్లిమర్ల మండలం సీతారామునిపేట, పూసపాటిరేగ మండలం గోవిందపురం విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు. లైన్ల నిర్వహణ పనుల కారణంగా సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

డెంకాడ, భోగాపురం: డెంకాడ మండలం అక్కివరం, రాజుపులోవ సబ్ స్టేషన్ల పరిధిలో, భోగాపురం మండలంలో సోమవారం ఉదయం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



గొలగాంలో ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న ఎంపీపీ వాసుదేవరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు

డెంకాడ: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించి కొనసాగించాలని ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, జోన్-2 జోనల్ ఐటీ వింగ్ ఇన్‌చార్జ్ బడ్డుకొండ మణిదీప్, పార్టీ యువనాయకుడు బడ్డుకొండ ప్రదీప్, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు అన్నారు. మండలంలోని గొలగాం, గంట్లాం గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి వేతనదారుల వద్దకు వెళ్లి ఐదేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని, సంక్షేమాన్ని వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పాలన అందించారని, సచివాలయ వ్యవస్థతో ప్రజల ముంగిటకు పాలనను తీసుకొచ్చారని అన్నారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యం ఇస్తూ.. ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులను అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. పొదుపు సంఘాల రుణాలు మాఫీ చేయడంతో మహిళలను ఆర్థికంగా ఆదుకున్నారన్నారు. సంక్షేమ పాలన అందిస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా బడ్డుకొండ అప్పలనాయుడును, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బూర్లె అప్పలనాయుడు, గూడేల విష్ణు, తోరుతో త్రిమూర్తులు, సొసైటీ అధ్యక్షుడు బాలి సత్యనారాయణ, రమణరాజు, చిక్కాల జనార్దనరావు, బలసా అప్పారావు, ముద్దాడ రాము, దిండి కోటి, దిండి ధర్మ, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రేపటి నుంచి వేటకు విరామం

సంవత్సరం	లబ్ధిదారుల సంఖ్య	ఆర్థిక లబ్ధి
2019-20	2,645	26.45 (కోట్లు)
2020-21	2,772	27.72
2021-22	2,335	23.35
2022-23	2,944	29.44
2023-24	3,522	35.22

- ఏప్రిల్ 15 నుంచి జూన్ 16 వరకు వేట నిషేధం
- మత్స్య సంపద వృద్ధికి నిషేధాజ్ఞలు
- మత్స్యకారులకు ఠంచన్‌గా భృతి చెల్లిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం



పూసపాటిరేగ: తిప్పలవలస తీరం ఒడ్డున నిలిపిన పడవలు

పూసపాటిరేగ/భోగాపురం: సాగరంలో మత్స్య సంపద వృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఏటా మత్స్యసంపద వృద్ధి అయ్యే సమయం ఏప్రిల్ 15 నుంచి జూన్ 16వ తేదీ వరకు వేట నిషేధాజ్ఞలు జారీ చేసింది. 61 రోజుల పాటు నిషేధం అమలులో ఉంటుంది. ఈ సమయంలో ఉపాధి కోల్పోయిన మత్స్యకారులకు ప్రభుత్వం మత్స్యకార భృతి కింద ఒక్కో కుటుంబానికి రూ.10వేలు చొప్పున చెల్లిస్తోంది. గత టీడీపీ ప్రభుత్వం కేవలం రూ. 4వేలు మాత్రమే ఇచ్చేది. అది కూడా లబ్ధిదారులందరికీ సక్రమంగా అందేది కాదు. జన్మభూమికమిటీలు సూచించిన వారికే మంజూరయ్యేది. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఐదేళ్లుగా ఠంచన్‌గా వేటసాగించే ప్రతి మత్స్యకార కుటుంబ పెద్ద ఖాతాకు భృతి ఠంచన్‌గా జమచేస్తోంది.

ఇదీ పరిస్థితి

జిల్లాలో పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లో 27 కిలో మీటర్ల మేర తీరప్రాంతం విస్తరించి ఉంది. సముద్రతీరం వెంబడి 19 మత్స్యకార గ్రామాలు ఉన్నాయి. 21 వేల మంది చేపలవేటపైనే ఆధారపడి జీవిస్తున్నారు. జిల్లాలో 584 సాంకేతిక బోట్లు, 274 సంప్రదాయ బోట్లులో మత్స్యకారులు వేట సాగిస్తున్నారు. వేటపైనే ఆధారపడి జీవిస్తున్న 21 ఏళ్ల నుంచి 60 ఏళ్లలోపు మత్స్యకారులకు ప్రభుత్వం భృతి చెల్లిస్తోంది.

మత్స్యకారులకు భరోసా



వేట నిషేధ సమయంలో మత్స్యకారులను ఆదుకునేందుకు మత్స్యకార భరోసా పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.10వేలు సాయం అందజేస్తోంది. జిల్లాలో గత సంవత్సరం ఈ పథకం కింద 3,522 మందికి లబ్ధి చేకూరింది. ఈ సంవత్సరం 5,000 మందికి మత్స్యభరోసా అందనుంది. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు పనులు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

– మైలపల్లి నరసింహులు, మత్స్యశాఖ కార్పొరేషన్ డైరెక్టర్

నేరుగా బ్యాంకు ఖాతాకే మత్స్యకార భరోసా



వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో వేట నిషేధ సమయంలో అర్హులందరి ఖాతాల్లోకి రూ.10వేలు చొప్పున వైఎస్సార్ మత్స్యకార భరోసా జమవుతోంది. టీడీపీ ప్రభుత్వంలో కేవలం రూ.4వేలు ఇచ్చేవారు. అదికూడా నెలల తరబడి జాప్యం చేసి కొద్దిమందికే మంజూరుచేసేవారు. ఇప్పుడు అధికారులే మత్స్యకారుల ఇళ్లకు వెళ్లి పథకాలు మంజూరు చేస్తున్నారు.

– బర్రి చినఅప్పన్న, జిల్లామత్స్యకార సొసైటీ అధ్యక్షుడు, విజయనగరం

మహిళలంతా వైఎస్సార్‌సీపీ వెంటే..



ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, సిరిసహస్ర, ప్రదీప్, మణిదీప్‌లను పూలమాలతో సత్కరిస్తున్న పూసపాటిరేగ గ్రామస్తులు

- మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట
- సంక్షేమం కొనసాగాలంటే జగనన్న మళ్లీ సీఎం కావాలి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

పూసపాటిరేగ: మహిళా సాధికారతకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేసిందని, సంక్షేమ పథకాలను మహిళల పేరిటే మంజూరు అవుతున్నాయని వైఎస్సార్‌సీపీ నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరిసహస్రతో కలిసి పూసపాటిరేగలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి సుమారు వెయ్యి మందికిపైగా మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారంతా ర్యాలీగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రతీ ఇంటికి వెళ్లి ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. మీకు మంచి జరిగిందని అనిపిస్తే రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే అప్పలనాయుడు మాట్లాడుతూ.. ఇచ్చిన మాటకు కట్టుబడిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, గత ఎన్నికల సమయంలో ప్రజలు ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేశారని గుర్తుచేశారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను ఇంటివద్దకే అందేలా చేస్తున్నారన్నారు. అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాల నిధులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారన్నారు. జన బలం ఉన్న జగనన్నను ఎదుర్కొనేందుకు రాష్ట్రంలోని అన్ని పార్టీలు కూటమిగా జతకట్టాయని, అయినా కూటమిని ప్రజలు విశ్వసించడం లేదన్నారు. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్నతోనే సాధ్యమని అన్నారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కోశాధికారి కందుల రఘుబాబు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, జెడ్పీటీసీ మహంతి సీతాలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ చిక్కాల అరుణకుమారి, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు బడ్డుకొండ ప్రదీప్‌నాయుడు, బడ్డుకొండ మణిదీప్ నాయుడు, మహంతి జనార్దనరావు, అల్లాడ రమేష్, ఎస్.సత్యనారాయణరాజు, మహంతి లక్ష్మణరావు, టొంపల సీతారాం, చిక్కాల సాంబశివరావు, బావిశెట్టి నారాయణరావు, దాడిశెట్టి త్రినాథరావు, గుజ్జు సురేష్‌రెడ్డి, తాటిశెట్టి బాబు, పైడి మధు, గాబు సూరప్పన్నరెడ్డి, నడిపేన రమణ, రౌతు శ్రీరామ్మూర్తి, బొడ్డు ఎల్లాజీ, దేశెట్టి గణేష్, చాపల సత్తిబాబు, శాంతాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న యువజన విభాగం నాయకుడు ఈశ్వర్‌కౌశిక్, ఎంపీపీ అప్పలనాయుడు

విజయనగరం రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి పార్టీ యువజన విభాగం కార్యకర్తలంతా కృషి చేయాలని జిల్లా యువజన విభాగం నాయకుడు జి.ఈశ్వర్‌కౌశిక్, విజయనగరం ఎంపీపీ మామిడి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. మండలంలోని సుంకరిపేట, మలిచర్ల పంచాయతీలో పార్టీ యువజన విభాగం కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు మరోసారి గుర్తు చేయాలని కార్యకర్తలకు సూచించారు. సచివాలయ వ్యవస్థతో 1.4 లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడంతో పాటు 2.5 లక్షల మందికి గ్రామ వలంటీర్లుగా నియమించడం జరిగిందన్నారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పెద్ద ఎత్తున ఉద్యోగాలను భర్తీ చేసిన విషయాన్ని నిరుద్యోగ యువతకు వివరించాలన్నారు. విద్య, వైద్య రంగాల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన విప్లవాత్మకమైన మార్పులను, తద్వారా ప్రజలకు జరుగుతున్న మేలును వివరించాలన్నారు. గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో ప్రజలకు ఇంటి వద్దకే సేవలు అందుతుండగా.. ప్రతిపక్షాలు వాటిని అడ్డుకున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు, యుజవన విభాగం నాయకులు కోరాడ రవికుమార్, పార్టీ నాయకులు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా



భోగాపురం: పంచాయతీ సెక్రటరీ రమణమ్మకు రాజీనామా పత్రాలను అందజేస్తున్న నందిగాం వలంటీర్లు



నెల్లిమర్ల రూరల్: రాజీనామా పత్రాలు చూపిస్తున్న మొయిద సచివాలయ వలంటీర్లు

భోగాపురం: మండలంలోని రామచంద్రపేట గ్రామ సచివాలయ పరిధి నందిగాం గ్రామంలో సేవలందిస్తున్న ఏడుగురు వలంటీర్లు రాజీనామా చేశారు. పంచాయతీ కార్యదర్శి రమణమ్మను శనివారం కలిసి తమ రాజీనామా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధాన కర్తలుగా ఉంటూ నిస్వార్థంగా సేవలు అందిస్తున్న తమపై టీడీపీ, జనసేన నాయకులు చేస్తున్న తప్పుడు ఆరోపణలతో మనస్తాపం చెంది రాజీనామా చేసినట్లు తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నను మళ్లీ సీఎంగా, బడ్డుకొండ అప్పలనాయుడును ఎమ్మెల్యేగా, బెల్లాన చంద్రశేఖర్‌లను ఎంపీగా గెలుపించుకునేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. మళ్లీ అధికారంలోకి జనన్నే ప్రభుత్వమే వస్తుందని, తమను మళ్లీ వలంటీర్లుగా నియమిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజీనామా చేసిన మహిళ వలంటీర్లకు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, సర్పంచ్ గరే మురళీమోహనరావు అభినందనలు తెలియజేశారు.

నెల్లిమర్ల రూరల్: మండల వ్యాప్తంగా వలంటీర్ల రాజీనామాలు కొనసాగుతున్నాయి. అన్ని గ్రామాల నుంచి వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తున్నారు. ఆయా గ్రామ సచివాలయాల పరిధిలో కార్యదర్శులకు రాజీనామా పత్రాలను అందజేస్తున్నారు. మండలంలోని మొయిద, కొండగుంపాం, సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న వలంటీర్లు శనివారం తమ రాజీనామా పత్రాలను కార్యదర్శులకు అందజేశారు. ఐదేళ్లుగా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసిన తమని పింఛన్ల పంపిణీ నుంచి ప్రతిపక్షాలు దూరం చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

వైఎస్సార్‌సీపీతోనే అణగారిన వర్గాల అభ్యున్నతి

- ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి
- ఫూల్‌బాగ్ కాలనీలో ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: అణగారిన వర్గాల అభ్యున్నతి వైఎస్సార్‌సీపీతోనే సాధ్యపడుతుందని, గడిచిన 5 ఏళ్ల పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆచరణలో చేసి చూపించారని ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 2వ డివిజన్ ఫూల్‌బాగ్ కాలనీలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులు, ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చి విజయ తిలకం దిద్దారు. అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. అనంతరం కోలగట్ల కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనకు మరోమారు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. స్థానిక కార్పొరేటర్ బండారు ఆనంద్‌బాబు, మాజీ కౌన్సిలర్ పిన్నింటి చంద్రమౌళి మాట్లాడుతూ..ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృతంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మరోసారి వైఎస్సార్‌సీపీకి అవకాశం ఇచ్చినట్లయితే అభివృద్ధి, సంక్షేమాన్ని మరింతగా మెరుగుగా అమలు చేస్తామన్నారు. నగరంలో మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేసిన ఒకే ఒక్క వ్యక్తి కోలగట్ల వీరభద్రస్వామి అని కొనియాడారు. రహదారుల విస్తరణ, ప్రధాన జంక్షన్ల అభివృద్ధి, పట్టణ సుందరీకరణ, తాగునీటి సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. నగరంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు 11 వాటర్ ట్యాంకులను నిర్మించి, 585 ఇంటర్ కనెక్షన్ ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ఆయనకు మరోసారి ఆయనకు అవకాశం ఇస్తే నగరం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో మేయర్ వి.విజయలక్ష్మి, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ శెట్టి వీరవెంకట రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.